# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :245 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 09-12-2025 | పేజీలు:4 వెల: 2.00


## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైకర్

మంచిర్యాల, మంచిర్యాల జిలా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన కొండపర్తి సందీప్ (26) అనే వ్యక్తికి తన భార్యతో కలిసి శ్రీరాంపూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి సందీప్ తన తోడల్లుడైన ఓదెలకు చెందిన సుమన్‌తో కలిసి శ్రీరాంపూర్ నుండి మంచిర్యాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. కాలేజ్ రోడ్డు సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగగానే బైక్ అదుపుతప్పి డివైడర్ కు ఢీ కొట్టడంతో కింద పడ్డారని తెలిపారు. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతిచెందగా సుమన్ కు తీవ్ర గాయాలైనాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని సందీప్ మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సుమన్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.కాగా ప్రస్తుతం సందీప్ ఐఎన్టీయూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు దగ్గర డ్రైవర్ గా పనిచేస్తూన్నాడు.

## అట్టహాసంగా గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం



హైదరాబాద్,డిసెంబర్8, తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబర్ సమ్మిట్ ప్రారంభమయ్యింది. ఈ సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సమ్మిట్ వేధిక అయిన ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేట పూర్తిగా భద్రతా వలయంలో వెళ్లింది. దేశ, విదేశాలకు చెందిన ఫార్ఛ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, దిగ్గజ పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండటంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో మీర్‌ఖాన్‌పేట వచ్చే మార్గాల్లో సోమ, మంగళవారాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, సాధారణ ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. ప్రధానంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-765)లో వీడియోకాన్ జంక్షన్ నుంచి తుక్కుగూడ, నెహ్రూ ఔటర్ రోటరీ (ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ నంబర్-14), హర్షాగూడ, మహేశ్వరం గేట్, కొత్తూర్ క్రాస్ రోడ్స్, పవర్ గ్రిడ్ జంక్షన్ మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. కొత్తూర్ క్రాస్ రోడ్స్ నుంచి పెద్ద గోల్కొండ, ఓఆర్‌ఆర్ ఎగ్జిట్-15 మధ్య ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. ఔటర్ నుంచి ఎన్‌హెచ్-765 మీదుగా వచ్చే భారీ వాహనాలు తుక్కుగూడ ఔటర్ (ఎగ్జిట్ నంబర్-14) వద్ద కాకుండా పెద్ద గోల్కొండ, ఓఆర్‌ఆర్ (ఎగ్జిట్15) వద్ద మళ్లింపులు తీసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, బెటాలియన్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఏఆర్, స్పెషల్ పార్టీ తదితర విభాగాల నుంచి మొత్తం 6 వేల మంది సిబ్బందిని మోహరించా మని, వీరంతా రెండ్రోజులపాటు బందోబస్తు విధుల్లో ఉంటారని ప్రకటించారు. మొత్తం ఆరు అంచెల భద్రత నడుమ ఈ కార్యక్రమం జరుగుతుందని, సమ్మిట్ ప్రధాన వేదిక వద్ద ముగ్గురు అడిషనల్ డీజీలు, ఐదుగురు ఐజీపీలు, 10 మంది ఐపీఎస్‌లు, 170 మంది యువ పోలీస్ అధికారులు, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సాంకేతికతలో నిపుణులైన డీసీపీ స్థాయి సిబ్బంది భద్రతను పర్యవేక్షిస్తారని వివరించారు. పార్కింగ్ మేనేజ్‌మెంట్‌కు డీసీపీ స్థాయి అధికారులను నియమించామని, సభాప్రాంగణానికి వచ్చే వీవీఐపీల భద్రత కోసం స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, ఈవెంట్ సెక్యూరిటీ టీమ్‌లు ఉంటాయని తెలిపారు. వేదికతోపాటు వీవీఐపీలు వచ్చే మార్గాలు, పారింగ్ జోన్లలో 115 నైట్-విజన్, పీటీజెడ్ కెమెరాలు అమర్చామని, ఇవి ప్రధాన కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై ఉంటాయని పేర్కొన్నారు. టాఫిక్, భద్రత, సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించేందుకు 10 డ్రోన్ బృందాలను మోహరించినట్టు తెలిపారు.

## రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్..అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన

హైదరాబాద్, రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు.

'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు.



కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కళ్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్‌ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

## టిక్కెట్ ధరలపై కేంద్రం అజమాయిషీ..అమల్లోకి తీసుకు వచ్చినట్లు ఎయిర్ ఇండియా ప్రకటన

న్యూఢిల్లీ,డిసెంబర్8: 'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా సోమవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది.ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధారించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. గత ఆరు రోజులుగా ఈ సంస్థకు చెందిన వందలాది విమానాలు రద్దు, ఆలస్యం అవుతున్నాయి. ఏడో రోజైన సోమవారం ఉదయం కూడా 400 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలపై ప్రభావం పడింది. పలు ఎయిర్‌లైన్స్ టికెట్ రేట్లను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం టికెట్ ధరలపై పరిమితి విధించింది. ఈ మేరకు ఈనెల 6వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆదేశాలకు అనుగుణంగా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా (ంతిస ఎనిటతిజీ) చర్యలు చేపట్టింది. టికెట్ రేట్లపై కేంద్రం విధించిన పరిమితిని నేటి నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ పరిమితి ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎయిర్ ఇండియా 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఈ మార్పుల వేళ ఎవరైనా ఎయిర్ ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తామని స్పష్టం చేసింది. ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం దృష్ట్యా డిసెంబర్ 6న విమాన టికెట్ల ధరలను పౌర విమానయాన శాఖ క్రమబద్ధీ కరించింది. ఈమేరకు ఆయా ఎయిర్‌లైన్స్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎయిర్ ఇండియా తాజాగా చర్యలు చేపట్టింది. ఇండిగో సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని విమానయాన సంస్థలు టికెట్ ఛార్జీలను పెంచుతుండటంపై కేంద్రం స్పందించింది. విమాన చార్జీలపై పరిమితులను విధించింది.



## ఇండిగో సంక్షోభంతో సంస్థ షేర్లు పతనం



న్యూఢిల్లీ,డిసెంబర్8: దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగు తోంది. వరుసగా ఏడోరోజైన సోమవారం కూడా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబై సహా దేశ వ్యాప్తంగా 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. ఇక ఈ సంక్షోభం వేళ ఇండిగో షేర్లు భారీగా పడిపోయాయి. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్ ధర సోమవారం భారీగా పడిపోయింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఏకంగా 7 శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో షేర్లు రూ.5,160 వద్ద, 3.92 శాతం (రూ.210.50) నష్టంతో ట్రేడవుతున్నాయి. ఇక గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఈ షేర్ల విలువ 9 శాతానికి పైగా విలువ కోల్పోయిన విషయం తెలిసిందే.రోజుకు సుమారు 2,300 విమానాలు ఇండిగో ఎయిర్‌లైన్స్ నడుపుతున్నది. దీంతో దేశీయ విమానయాన మార్కెట్‌లో దాదాపు 65 శాతం ఆ సంస్థ ఆధీనంలో ఉన్నది. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు ఇండిగోపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాల నేపథ్యంలో పైలట్ల కొరత ఎదురైంది. దీంతో డిసెంబర్ 2 నుంచి రోజుకు వేల సంఖ్యలో విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో ఇండిగో ఎయిర్‌లైన్స్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విమాన సర్వీసుల పునరుద్ధరణను వేగవంతం చేసింది. శనివారం 1,500, ఆదివారం 1,650 విమానాలు నడిపింది. 138 గమ్యస్థానాలలో 135కి కనెక్టివిటీని పునరుద్ధరించింది. అలాగే ప్రయాణికులకు రూ.610 కోట్ల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. ప్రభావిత ప్రయాణికులకు సుమారు 3,000 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది.

కొన్ని రోజులుగా ఇండిగో సంస్థ నడిపే విమానాలు రద్దు కావడం దేశవ్యాప్తంగా తీవ్ర గందరగోళానికి కారణమవుతోంది. గత కొన్ని రోజుల్లో ఇండిగోకు చెందిన వందల కొద్దీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందడంతో ఆ సంస్థ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆ ప్రభావం ఆ కంపెనీ షేర్లపై కూడా స్పష్టంగా కనబడుతోంది. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో భారీగా పతనమవుతున్నాయి. గత ఐదు సెషన్లలో ఇండిగో సంస్థ షేర్లు 9 శాతానికి పైగా పతనమయ్యాయి. సోమవారం ఉదయం ఏకంగా 7 శాతానికి పైగా పడిపోయాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ షేర్లు 7.68 శాతం నష్టంలో ఉన్నాయి. దీంతో ఆ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సోమవారం నుంచి ఇండిగో కార్యకలపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సోమవారం ఇండిగో సంస్థ 1, 650 విమాన సర్వీసులను అందిస్తోంది. కాగా, గత కొన్ని రోజుల్లో రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి రిఫండ్ల రూపంలో రూ.610 కోట్లను ఇండిగో విడుదల చేసింది. అలాగే మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని ప్రభుత్వం వెల్లడించింది.

## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం..దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు



న్యూఢిల్లీ,డిసెంబర్8: దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగు తోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యా యి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్), హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134 విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

## ఇండిగో సంక్షోభంపై అత్యసవర చర్చ కుదరదు

న్యూఢిల్లీ,డిసెంబర్8:ఇండిగో విమానాల రద్దుపై న్యాయ జోక్యం కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. పరిస్థితులను గమనించి, దానిని పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుందని పేర్కొంది. లక్షలాది మంది వివిధ విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారనే వాస్తవాన్ని తాము గమనించామని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది చాలా తీవ్రమైన అంశం. లక్షలాది మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపో యారు. భారత ప్రభుత్వం సకాలంలో చర్య తీసుకుని ఈ సమస్యను గుర్తించిం దని మాకు తెలుసు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు మరియు ఇతర ముఖ్యమైన సమస్యలు ఉంటాయని తెలుసఅని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం పేర్కొంది. గత కొన్ని రోజులుగా పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయని, దీంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఒక న్యాయవాది కోర్టుకు తెలిపారు. విమానాల రద్దు గురించి ప్రయాణికులకు తెలియజేయబడదు అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 95 విమానాశ్రయాల్లో సుమారు 2,500 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని, ప్రయాణికులు ఇబ్బందులు ప దుతున్నారని అన్నారు. ఇండిగో సంక్షోభం ఏడవ రోజుకి చేరుకుంది. సోమవారం ఢిల్లీ, బెంగళూరు విమానాశ్రయాల నుండి 250కి పైగా ఇండిగో విమానాలు రద్దయాయ్యాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే బెంగళూరు విమానాశ్రయం 117 సేవలను రద్దు చేసినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదలచుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది.



## సంపాదకీయం

మంగళవారం 09-12-2025

# శిఖరాగ్ర బంధం!.. రష్యాతో అనుబంధం

సంక్లిష్ట సమయాల్లో సైతం నమ్మకమైన నేస్తంగా నిరూపించుకున్న రష్యాతో అనుబంధం మరింత దృఢతరమైంది. గురువారం భారత పర్యటన కోసం వచ్చిన రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశమైనా, ఆపై ఇరు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాలైనా ఈ సంగతిని నిరూపిస్తున్నాయి. వర్తమాన ప్రపంచ స్థితిగతులు సజావుగా ఏమీ లేవు. ఉక్రెయిన్‌తో రష్యా నాలుగేళ్లుగా యుద్ధంలో తలమునకలైంది. గడియకో మాట మాట్లాడే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంగతెలా ఉన్నా యూరప్ దేశాలు ఈ విషయంలో రష్యాపై కత్తులు నూరుతున్నాయి. ఉక్రెయిన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి మధ్యమధ్యలో ట్రంప్ ప్రయత్నిస్తున్నా యూరప్ దేశాలు... ప్రధానంగా జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ ఎట్లాగైనా రష్యా మెడలు వంచాలని చూస్తున్నాయి. పుతిన్ భారత పర్యటనకు ముందు 'మా భద్రతను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించండి' అంటూ భారత్‌లో యూరోపియన్ యూనియన్ (ఈయూ) రాయబారి హెర్వ్ డెల్ఫిన్ మనకు చెప్పటం గమనించదగ్గది. రష్యా చమురు కొంటున్నందకు ఇప్పటికే అమెరికా ఆగ్రహించి, మనపై 25 శాతం అదనపు సుంకాలు విధించింది. ఇతరత్రా వాణిజ్య ఒప్పందాలకు బ్రేక్ వేయాలంటూ ఒత్తిళ్లు తెస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం పర్యవసానంగా నాలుగేళ్ల నుంచి రష్యాకు పాశ్చాత్య బ్యాంకింగ్ వ్యవస్థతో లింక్ తెగిపోయింది. వాణిజ్య సంబంధాలూ అంతే. ఇదే సమయంలో మనతో రష్యా ఆర్థిక సంబంధాలు మెరుగయ్యాయి. మన దేశం నిరుడు 5,600 కోట్ల డాలర్ల విలువైన ముడిచమురు కొనుగోలు చేసింది. అమెరికా ఒత్తిడి పర్యవసానంగా ఇటీవల ఆ కొనుగోళ్లు తగ్గినా ఇరు దేశాల వార్షిక వాణిజ్యం 6,870 కోట్ల డాలర్లకు చేరుకుంది. దీన్ని 10,000 కోట్ల డాలర్లకు చేర్చాలని ఇరుదేశాల లక్ష్యం. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక పుతిన్ ఒక దేశంలో అధికారిక పర్యటనకు రావటం ఇదే తొలిసారి. ఈసారి సైనిక సామగ్రి, ఆయుధాలకు సంబంధించికాక ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలపైనే ఇరు దేశాలూ కేంద్రీకరించాయి. ఇరు దేశాధినేతల సమక్షంలో సంతకాలైన ఆర్థిక సహకార ఒప్పందం 2030 వరకూ షిప్పింగ్, కెమికల్స్, ఆరోగ్యం వగైరారంగాల్లో పరస్పర సహకారానికి మార్గం సుగమం చేస్తుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దిశగా కలిసి పనిచేయాలని కూడా ఇరు దేశాలూ నిర్ణయించాయి. అయిదో తరం సుఖోయ్ ఎస్‌యూ%-%57 యుద్ధ విమానాల అమ్మకానికి రష్యా సుముఖత చూపడమేకాక, వాటిని భారత్‌లోనే ఉత్పత్తి చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే రష్యా రియాక్టర్లతో రెండో అణువిద్యుత్ ప్రాజెక్టు నెలకొల్పే అవకాశాన్ని పరిశీలించాలని రెండు దేశాలూ నిర్ణయించాయి. ఈ సమావేశం కోసం మోదీ, పుతిన్‌లిద్దరూ ఈ ఏడాది అయిదుసార్లు ఫోన్లలో సంభాషించుకోవటంతోపాటు చైనాలోని తియాన్జిన్‌లో మొన్న సెప్టెంబర్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్రం సందర్భంగా కలుసుకున్నారు. ఈ పర్యటనలో కుదరబోయే ఒప్పందాలపైనా, ప్రస్తావనకు రాబోయే భిన్న అంశాలపైనా గత ఆర్నెల్లుగా రెండు దేశాలమధ్యా ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. మొన్న ఆగస్టులో విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యాను సందర్శించి పుతిన్‌ను కలిశారు. అంత క్రితం మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా వెళ్లారు. ఇవన్నీ శిఖరాగ్ర సమావేశం విజయవంతం కావటానికి దోహద పడ్డాయి. ఎవరితోనైనా తాము కుదుర్చుకునే ద్వైపాక్షిక ఒప్పందాలు మూడో దేశానికి వ్యతిరేకం కాదని మన దేశం మొదటినుంచీ చెబుతోంది. రష్యాతో సంబంధాల విషయంలో అమెరికా, యూరప్ దేశాల ఒత్తిళ్లు పనిచేయబోవని ఈ శిఖరాగ్ర సమావేశం నిరూపించింది. చైనా-రష్యా సంబంధాలు ప్రస్తుతానికి బాగున్నా, ఆసియాలో తన ప్రయోజనాలను విడనాడుకోవటానికి రష్యా సిద్ధంగా లేదు. అలాగే అమెరికా-చైనా సన్నిహిత మవుతున్న తీరును కూడా రష్యా గమనిం చకపోలేదు. ఎవరెవరితో కలుస్తారో, ఏ కూటములు ఎన్నాళ్లు మనుగడలో ఉంటాయో తెలియని అయోమయ స్థితిలో స్వతంత్ర విదేశాంగ విధానమే సర్వవిధాలా మేలైనదని మన దేశం చాటిచెప్పింది.

# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు !



న్యూఢిల్లీ,అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృథా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాధ్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఎ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ఢమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మిటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమా నాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెళ్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్, సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్. ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది. దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే. కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారింది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పుడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.

# కాలపరీక్షకు నిల్చిన భారత్-రష్యా మైత్రి



న్యూఢిల్లీ,భారత్ 23 వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ అరుదెంచడం యావత్ ప్రపంచ దేశాల దృష్టి భారత్‌పైనే ఉంది. ఈ సదస్సు ప్రక్రియ 2000 సంవత్సరం లో ప్రారంభమైన తరువాత పుతిన్ పర్యటన నాలుగేళ్ల విరామం చేసుకోవడం ఇంతవరకు లేదు. అగ్రరాజ్యం అమెరికా సహా నాటో కూటమి లోని అన్ని దేశాలకు చుక్కలు చూపిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు రోజుల పాటు భారత్‌లో పర్యటించడం అమెరికాతోపాటు పొరుగున ఉన్న పాకిస్థాన్ నిశితంగా గమనిస్తోంది. భారత దేశానికి చిరకాల మిత్ర దేశంగా ఉన్న రష్యా గత కొన్ని దశాబ్దాలుగా భారత్‌కు రక్షణ, సాంకేతిక పరిజ్ఞాన, తదితర రంగాల్లో సహాయం అందిస్తోంది. పుతిన్ తాజా పర్యటనతో భారత్ రష్యా మధ్య ఏయే రంగాల్లో ఎలాంటి ఒప్పందాలు జరుగుతాయన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఉభయ దేశాల ప్రభుత్వాల మధ్య వ్యూహాత్మక పరస్పర ప్రయోజన ఒప్పందాలు పది వరకు, అలాగే వాణిజ్య, వాణిజ్యేతర సంస్థల మధ్య 15 ఒప్పందాలు మొత్తం 25 ఒప్పందాలు కుదురుతాయని తెలుస్తోంది. ఇవి కాక ఈ సదస్సులో రెండు లక్షాలు తెరపైకి వస్తాయని చెబుతున్నారు. మొదటిది ద్వైపాక్షిక సంబంధాలను నడిపించే నాయకత్వం, రెండోది రష్యా ఉక్రెయిన్ యుద్ధ నివారణకు చేస్తున్న ప్రయత్నాలపై సమీక్ష. ద్వైపాక్షిక సంబంధాల విషయానికి వస్తే ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు నిలబడుతున్నాయి. సోవియెట్ యూనియన్ పతనమైనా, భారత్అమెరికా సంబంధాలు బలపడినా, 2020లో చైనా భారత్ సరిహద్దుల మధ్య సంఘర్షణలు చెలరేగినా, ఉక్రెయిన్ యుద్ధం, ఆపై అమెరికా, పశ్చిమదేశాల ఆంక్షలు, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల భారం అత్యధికంగా పెంచినా సరే రష్యాతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. అగ్రదేశాల ద్విధ్రువత్వం, ఏకధ్రువత్వం, బహుళ ధ్రువత్వ ప్రచ్ఛన్న యుద్ధాల నుంచి ఈ ద్వైపాక్షిక బంధాలు ఎదురొడ్డి నిలిచాయి. స్టాక్ మార్కెట్ విషయంలో భారతీయ విదేశీ విధానానికి రష్యా ఒక ఆస్తి వంటిదే. ఎలాంటి మెరుపులు లేకపోయినా, నిదానమైన, స్థిరమైన, ఊహించదగిన రాబడులను రష్యా అందిస్తోంది. గత 15 సంవత్సరాలుగా భారత్ రష్యా సంబంధాలు రూపాంతరం చెందాయి. రక్షణ రంగ సహకార సాపేక్ష ప్రాముఖ్యం నిదానంగా తగ్గుతూ వస్తున్నప్పటికీ, కొత్త రంగాల్లో సహకారం పెరుగుతోంది. చారిత్రకంగా భారత్ రష్యా మధ్య రాజకీయ, వ్యూహాత్మక సంబంధాలు వాటి వాణిజ్యం, ఆర్థిక భాగాలకంటే అతీతమైనవి. ఇతర ప్రధాన దేశాలకన్నా ఇవి భిన్నమైనవి. ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు ఎంతో నిగూఢంగా ఉన్నాయి. ఉదాహరణకు రష్యాకు భారత్ నుంచి ఎగుమతులు బంగ్లాదేశ్ కన్నా తక్కువగానే ఉన్నాయి. ఇంధన రంగంలో ఉభయదేశాల పరస్పర పెట్టుబడులు అమితంగానే ఉంటున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న సదస్సులో భారత్ భావి ప్రగతికి అవసరమైన ఇంధనం, ముడి వనరులు, కీలకమైన ఖనిజాలు, ఎరువులు, ఫార్మాక్యూటికల్స్, వ్యవసాయం, సముద్రమార్గాల అనుసంధానం, తదితర ముఖ్యమైన అంశాలపైనే దృష్టి కేంద్రీకరించనున్నారు. భారత్ నుంచి మానవ వనరులను రష్యాకు పంపించడం అత్యంత ప్రభావితం చేస్తోంది. పుతిన్ పర్యటన లోని రెండో ప్రధాన లక్షం ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగింప చేయడం. ఈ విషయంలో రెండు దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఈ మేరకు అమెరికా, రష్యా అధ్యక్షులతో భారత్ చర్చల పరంపర కొనసాగిస్తూనే ఉంది . ఈ ప్రయత్నాలు ఫలించినా, విఫలమైనా ప్రపంచ దేశాల మధ్య సమతుల్యతకు భంగం కలగకూడదు. ఐరోపా దేశాల ఉద్రిక్తతలు భారత్‌కు తెలుసు. ఇందులో భారత్ ఎలాంటి జోక్యం చేసుకోవడం లేదు. భారత్ ఎప్పుడూ ఉక్రెయిన్ విషయంలో శాంతి ఒప్పందం కుదరాలనే ఆకాంక్షిస్తోంది. అదే భారత్ విదేశాంగ విధానం. వాస్తవానికి ఉక్రెయిన్ చుట్టూ అత్యంత సంక్లిష్ట అంశాలు ముడిపడి ఉన్నాయి. రాజకీయ మార్గం ద్వారా శాంతి వైపు చర్చలు జరపడమే పరిష్కార సూత్రం. శాంతి ప్రక్రియవైపు పుతిన్‌ను ప్రోత్సహిస్తున్నప్పటికీ అమెరికాతో పుతిన్ చర్చించేటప్పుడు భారత్ వినడమే తప్ప మరేం చేయడానికి వీలుపడదు. ఉక్రెయిన్ శాంతి ఒప్పందం కుదిరి అమెరికారష్యాల మధ్య సంబంధాలు తిరిగి బలపడితే అవి భారత్ విషయంలో భౌగోళిక రాజకీయ వేదికను మార్చుకునే పరిస్థితి ఏర్పడుతుంది. అలా కాకుండా ప్రస్తుతం జరుగుతున్న ప్రయత్నాలు బెడిసికొడితే మనం పూర్తి స్థాయి రెండో ప్రచ్ఛన్న యుద్ధం వైపు చూడవలసి వస్తుంది. మరోవైపు రష్యా ఎప్పుడూ భారత్‌ను కీలక భాగస్వామ్య దేశంగానే పరిగణిస్తోంది. తన స్వప్రయోజనాలను ఆసియా లోని చైనాకు బలిపెట్టడానికి ఇష్టపడడం లేదు. మాస్కో దృష్టిలో చైనా రష్యాకు సంఘీభావం తెలుపుతూనే ఐరోపా దేశాలతో సంబంధాలను తెంచుకోవడం లేదు. ఈ విధంగా చైనా లాభపడడం రష్యాకు నష్టదాయకంగానే ఉంటోంది. సుదీర్ఘకాలంలో చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలన్న ఆలోచనతో రష్యా ఉంటోంది. భారత్ మాదిరి అమెరికా చైనా మధ్య మైత్రీ బంధాలు ఎలా ఉంటున్నాయో రష్యా గమనిస్తోంది. చైనాతో ట్రంప్ జి2 వ్యూహం రూపొందించుకోవడానికి ఆలోచిస్తున్నారు. అంటే అమెరికా, చైనా రెండూ ఒకే బాట, మాటపై ఉంటే ఏదైనా సాధించవచ్చని ట్రంప్ అభిప్రాయపడుతున్నారు. అయినాసరే అమెరికాతో ఎలాంటి ఒప్పందం కుదుర్చుకున్నా రష్యాతో సంప్రదించకుండా చైనా ఉండదు. ఏదెలాగున్నా మనం ఇప్పుడు పొత్తుల ప్రపంచంలో జీవిస్తున్నాం. ఇప్పుడు భారత్రష్యా మధ్య సాగుతున్న చర్చలు గొప్ప వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి దారి చూపిస్తాయన్న అభిప్రాయం ఏర్పడుతోంది.

## మహారాష్ట్రలో విచిత్ర ఘటన

పూణె, మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై అత్యాచారం కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు

వాషింగ్టన్, వెనిజులా లక్ష్యంగా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది. అమెరికా చర్యలు తమ పభుత్వాన్ని కూల్చివేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సాగనీయమని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు.

## రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

రాజస్థాన్,యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకుడికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని.. దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ధండ్ స్పష్టం చేశారు.

## ఆసక్తికర వివరణ...

హైదరాబాద్,తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యూటర్న్ తీసుకున్నారా? ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఇటీవల తీవ్ర విమర్శలకు దిగిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం రాజధాని అమరావతికి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అప్పటి పరిస్థితుల మేరకు పవన్ పై విమర్శలు చేయాల్సివచ్చిందంటూ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కి తగినట్లు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్ గా అభివృద్ధి చెందుతోందని అన్నారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి మంత్రి కోమటిరెడ్డి వచ్చారు. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అంటూ వ్యాఖ్యానించారు. ఇక ఏపీ ఉప ముఖ్యమంత్రిపై చేసిన విమర్శలకు వివరణ ఇస్తూ అప్పటి పరిస్థితుల మేరకు ఆ వ్యాఖ్యలు చేశానంటూ స్పష్టం చేశారు. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా.. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి. అదే స్నేహం కొనసాగాలి అంటూ అభిప్రాయపడ్డారు. ఇక గత నెల 26న పవన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి. కోనసీమ అందాలు గొప్పగా ఉంటాయని తెలంగాణ నేతలు తనతో అనేవారని, బహుశా వారి దిష్టి తగలడం వల్లే కొబ్బరి అందాలు పోయాయని అనిపిస్తోందని పవన్ నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఇలా పవన్ మాట్లాడిన రెండు రోజుల తర్వాత బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శలకు దిగడంతో రాజకీయ రచ్చ ప్రారంభమైంది. ఆ తర్వాత ఈ ఎపిసోడులోకి ఎంటరైన కాంగ్రెస్ మంత్రులు ఏపీ ఉప ముఖ్యమంత్రిపై తీవ్ర విమర్శలతో రచ్చ రచ్చ చేశారు. ఈ క్రమంలోనే మంత్రి కోమటిరెడ్డి చేసిన విమర్శలు తీవ్ర దుమారానికి తెరతీశాయి. పవన్ క్షమాపణలు చెప్పకపోతే ఆయన సినిమాలను తెలంగాణలో ఆడనిచ్చేది లేదంటూ మంత్రి కోమటిరెడ్డి వార్నింగ్ ఇవ్వడంపై తీవ్ర చర్చ జరిగింది. ఆయన హెచ్చరికలపై పవన్ అభిమానులు ఘాటుగా స్పందించారు. మంత్రిపై సోషల్ మీడియా వేదికగా విమర్శలకు తెరలేపారు.

## పురుషుడిపై మహిళ అత్యాచారం..మహారాష్ట్రలో విచిత్ర ఘటన

పూణె, మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే

# ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను “టైడ్” మరియు “అన్-టైడ్” గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల

అమరావతి,మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

# కొత్త నేతలంతా రివర్స్!

హైదరాబాద్,తెలంగాణ బీజేపీ నేతల తీరు ఓ అడుగు ముందుకేస్తే.. నాలుగడుగులు వెనక్కి వేసినట్టుగా ఉంటుంది ఈ మధ్య. దీంతో పార్టీ వ్యవహారాలపై అగ్ర నేతలు ఫోకస్ చేశారు. ఇందులో భాగంగానే నేతలతో బీఎల్ సంతోష్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించినట్టు తెలుస్తోంది. అయితే ఈ మీటింగ్ తర్వాత కమలనాథులు డైలమాలో పడ్డారా? కొత్త నేతలంతా రివర్స్ అయ్యారా..? ఎంత చేసిన ఇంతేనా అంటూ అసహనంలోకి వెళ్లారా..? అసలు సంతోష్ ఇచ్చిన ట్రీట్‌మెంట్ పాత నేతల్లో ఉత్సాహం.. కొత్త నేతల్లో నిరుత్సాహంగా ఎందుకు మారింది?

బీజేపీ నేతలకు అధిష్టానం స్ట్రాంగ్ వార్నింగ్

పార్టీపై, పార్టీ నాయకత్వంపై బురద జల్లడం, విమర్శలు ఎక్కుపెట్టడం, నోటికొచ్చిందల్లా అనేయడం, ఎప్పుడూ అసంతృప్తి, అసహనం వెళ్లగక్కడం ఆపండి.. ఆడిన డ్రామాలు చాలు, పార్టీలో ఉంటే ఉండండి.. వెళ్తే వెళ్లండి, ఇట్లాంటి మీ త్యాగం, మీ శ్రమ అక్కర్లేదు అంటూ తెలంగాణ బీజేపీ నేతలకు అధిష్టానం కుండబద్ధలు కొట్టినట్టు చెప్పిందట. అయితే అధిష్టాన పెద్దల వార్నింగులు.. ఫలితాలను తెచ్చి పెడతాయా..? డ్యామేజ్ చేసి పెడతాయా..? అన్నది ఇప్పుడు రాష్ట్ర బీజేపీతో పాటు, పొలిటికల్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తరాలు మారిన తల రాతలు మారలేదనట్టూ ఇప్పటికే నేతలంతా తలోదిక్కు అనేలా వ్యవహరిస్తూ విభేదాలతో రచ్చ చేసుకుంటున్నారు. కేవలం కొత్త నేతలే పార్టీలో అలజడులు సృష్టిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. కానీ కొత్త నేతలు అలా వ్యవహరించడానికి ప్రధాన కారణం పాత నేతలేనన్నది మరో టాక్. మరి రాష్ట్ర నాయకత్వ లోపమా..? జాతీయ నాయకత్వ లోపమా..? లేక నేతల వ్యక్తిగత ఇగోనే కారణమా అనేది ప్రస్తుతం పార్టీలో జోరుగా నడుస్తున్న చర్చ.

పార్టీ నేతలపై రాజాసింగ్ ఫైర్

కొందరు నాయకుల తీరు కారణంగా కమలం పార్టీ పరిస్థితి రోజురోజుకూ ఆగాథంలోకి కూరుకుపోతుందనే చర్చ జరుగుతోంది. ఒకప్పుడు సిద్ధాంతాలకు, క్రమశిక్షణకు కేరాఫ్‌గా నిలిచిన పార్టీ.. ఇప్పుడు పలువురు నేతల తీరుతో ఆ గుర్తింపును దాదాపుగా చెరుపుకునే స్థితికి తెచ్చుకుందనే చర్చ సైతం ఆ పార్టీలోనే వినిపిస్తోంది. సొంత పార్టీ నేతలే ఒకరికొకరు వ్యక్తిగత దూషణలు, విమర్శలు, కుమ్ములాటలు చేసుకుంటూ పార్టీ పరువును తీస్తున్నారనే చర్చ పొలిటికల్ సర్కిల్లో వినిపిస్తోంది. ఈ ట్రెండ్ క్రమంగా పెరుగుతూ, రచ్చకెక్కుతున్న తీరు ఇటు పార్టీలో, అటు రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. ఇప్పటికే రాజాసింగ్ రాజీనామా చేసిన అనంతరం కూడా పార్టీపైన, పార్టీ నేతలపైనే ఘాటుగా స్పందిస్తున్నారు. వరుస కౌంటర్లతో విరుచుకుపడుతున్నారు. పార్టీలో ఉన్న కిషన్ రెడ్డి లాంటి కొందరు పాత సామాన్ల లాంటి సీనియర్లు పక్కకు తప్పుకుంటే తప్పా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాదని కరాఖండిగా చెప్పేస్తున్నారు. రాజాసింగే కాదు పార్టీలో మెజారిటీ నేతల తీరు కూడా అదే తీరు లెక్క కనిపిస్తుందట.

దేశ వ్యాప్తంగా ఒక లెక్క, తెలంగాణ మరోలెక్క అన్నట్టు గా బీజేపీ భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణకు మారుపేరు అనే నానుడి ఉంది. ఎందుకంటే దాని ముఖచిత్రం వెనక రాష్ట్రీయా స్వయం సేవక్ సంఘ్ ఉంది కాబట్టి. హిందుత్వ సైద్దాంతికంగా, సిద్ధాంత పరంగా కమలం పార్టీ నిలబడగలిగిందనే టాక్ ప్రజల్లో వుంది. ఈ మధ్యే ఆర్ఎస్ఎస్ సెంచరీ సెలబ్రేషన్స్ దేశ వ్యాప్తంగా గొప్పగా చేసుకొంది. కానీ అందుకు భిన్నంగా తెలంగాణలో బీజేపీ వ్యవహారం నడుస్తుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా ఒక లెక్క, తెలంగాణలో మరోలెక్క అన్నట్టుగా బీజేపీ తయారైంది. నాడు రచ్చకెక్కలంటే నేతల్లో గుబులుండెది. అంత క్రమశిక్షణ నేతల్లో కనిపించేదట.. కానీ ఇప్పుడ%శీ%దుకు బిన్నంగా తెలంగాణ బీజేపీలో కొంతమంది నేతల వ్యవహారం ఉంది.

రాష్ట్ర బీజేపీ నేతలకు బీఎల్ సంతోస్ క్లాస్

ఇలాంటి సమయంలో ఆ పార్టీ జాతీయ సంస్థగత ఇంచార్జ్ బీఎల్ సంతోష్ రాష్ట్రానికి వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బీజేపీ నేతలను ఎడా పెడా ఏకి పడేశారనే టాక్ నడుస్తోంది. పార్టీ హైవేపై ఉంది. బైపాస్ చేయకండి, షార్ట్ కట్ రూట్‌లు మంచివి కావు, దేశ ప్రజలు నమ్మి మూడు సార్లు అధికారం ఇచ్చారు.. తెలంగాణలో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించారు. వచ్చే టర్మ్ కూడా కాషాయ పార్టీదే విజయం, తెలంగాణ ప్రజలు


# ఎందుకింత అసహనం?

హైదరాబాద్,మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఒక సభలో మాట్లాడుతూ హిందూ దేవతలను అవమానించారని బిజెపి, దాని అనుబంధ భావజాలం కలిగిన కొందరు నానారభస చేస్తున్నారు. ఈ మధ్య హిందూమతం మీద కానీ, దేవీదేవతల మీద కానీ ఎవరేం మాట్లాడినా వీళ్లు వెంటపడుతున్నారు. ఆ మాట్లాడిన దానితో సంబం ధం లేకుండానే వీళ్ల మనోభావాలు దెబ్బతినడం మనదేశంలో మాత్రమే కనిపించే ఎనిమిదవ వింత. మనోభావాలు అంటే ఏమిటో, అవి ఎలా ఉంటాయో వీళ్ళయినా పాపం ప్రజలకు ఏనాడూ చెప్పిన పాపాన పోలేదు. ప్రజలకెవరికీ లేని, రాని మనోభావాల గొడవ సదరు గుంపు వారికే కలగటం వారికి రాజకీయంగా సంక్రమించిన హక్కు కావొచ్చు. ముఖ్యమంత్రి మాటల దగ్గరకి వస్తే -ఆయన హిందూమతం లోని బహు దేవతారాధనను ప్రస్తావించారు. ఎవరికినచ్చిన దేవుణ్ణి వారు మొక్కుతారు అన్నట్టు మాట్లాడారు.ఎవరి మనస్తత్వానికి దగ్గరగా వుండే దేవుడిని వారు మొక్కుతారని అన్నారు. ఇదంతా ఆయన కేవలం దైవసంబంధమైన చర్చలో భాగంగా మాట్లాడింది కాదు. ఆనాటి సభలో కాంగ్రెస్ పార్టీలో గల స్వేచ్ఛ గురించి మాట్లాడుతూ, పార్టీలో రకరకాల మనస్తత్వాలు కలిగిన వాళ్ళు ఉంటారని చెప్పి, దానికి సమర్థనగా మాత్రమే ఈ ప్రస్తావన తెచ్చారు. ఆయన ఉద్దేశంలో తప్పు లేదు. ఆయన మాటల్లో కూడా తప్పులేదు. దేవతలను కించపరచటం అన్న సమస్యే అందులో లేదు. కానీ ఈ రభస చేస్తున్న వాళ్లకు మాత్రం అందులో తప్పు కనిపించింది. ఇదే గమ్మత్తు. మొన్న నాకు దేవుని మీద నమ్మకం లేదన్న పాపానికి దర్శకుడు రాజమౌళిని ఇలాగే ఇబ్బందిపెట్టారు. ముఖ్యమంత్రి దేవుళ్లను విశ్వసించని వ్యక్తి కూడా కాదు. ఆయన కూడా హిందువే కదా! ఫలానా పార్టీలో ఉన్న హిందువులు మాత్రమే నిజమైన హిందువులుగా, మిగిలిన వారు కానట్టుగా, వాళ్లకు మతం మీద కానీ, దేవుళ్ళ మీద కానీ మాట్లాడే హక్కు లేదన్నట్టుగా ఉంది వీళ్ల ప్రవర్తన. ఆలయాల్లోకి తోటి హిందువులైన దళితులను అనుమతించకుండా అవమానిస్తుంటే దాని మీద స్పందించకుండా మౌనవ్రతాన్ని పాటించే ఈ అపర భక్తశిఖామణులు ఇట్లాంటి అనవసర రాద్ధాంతాలు దేవుళ్ల పేరుతో చేయటంలోని ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. వీళ్లకు మతం మీద రాజకీయాలు చేయటం తప్ప ప్రజల కష్టనష్టాలు పట్టవు. సదరు వ్యక్తులు తమ రాజకీయ జీవితంలో ప్రజలకోసం కనీసం ఒక్క శాతమైనా సమయాన్ని కేటాయించారో లేదో తెలియదు.కానీ తొంభై తొమ్మిది శాతం మాత్రం ఈ మత రాజకీయాలకే కేటాయిస్తారు. అయితే హిందూమతం మీద గుత్తాధిపత్యం ఉన్నట్లుగా మాట్లాడే వీళ్లకు ఆ మతం తాలూకు చరిత్ర, దాని లోతులు గానీ తెలియవు. తెలిసే అవకాశాలు కూడా లేవు. ఎందుకంటే వీళ్ళు రాజకీయాల



కోసం వాడుకోవడం తప్ప మతాన్ని అధ్యయనం చేసి దాని సారాన్ని ప్రజలకు తెలియజేయాలనే సంకల్పం ఉన్నవాళ్లు కాదు. ‘ఎవడబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేవు రామచంద్రా’ అని ఆవేదనతో భక్త రామదాసు పలికిన మాటల్లో భక్తి లేదా? నిష్కల్మషమైన భక్తితో తిన్నడు శివునికి మాంసం నైవేద్యంగా సమర్పించటాన్ని ఎవరైనా దోషంగా చూడగలరా? ఇట్లాంటి ఉదంతాలు హిందూమతంలో కుప్పలుగా దొరుకుతాయి. భక్తికి సంబంధించి ప్రాచీన కాలం నుంచి ఎవరి మార్గం వారికుంది. భాగవతంలో ప్రస్తావనకు వచ్చిన నవవిధ భక్తిమార్గాలకు తోడుగా అనేక మార్గాలు దేవుడనే భావనచుట్టూ రూపొందాయి. దేవుడికి, భక్తునికి మధ్య ఇలాంటివాళ్ల జోక్యం ఎందుకో మరి? మొన్నటికి మొన్న గిరిజనుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క సారక్కల్ని అవమానిస్తూ వాళ్ళసలు దేవుళ్లే కాదన్నాడు చినజీయర్ స్వామి. ఇప్పుడు నానాయాగి చేస్తున్న ఈ గుంపులోని వారు ఒక్కరూ నోరెత్తలేదు. షిరిడి సాయిబాబా మీద ఒక వర్గం వారు కించపరుస్తూ మాట్లాడినప్పుడు వీళ్ల మనోభావాలు దెబ్బతినలదు. కోట్లాది హిందువులు అటు సమ్మక్క సారక్కలను, ఇటు సాయిని కొలుస్తున్న సంగతి వీళ్లకు తెలియదా? మతం మీద శ్రద్ధ వల్లనో, దేవుని పట్ల భక్తి చేతనో వీళ్ళు రోడ్డెక్కటం లేదు. కేవలం రాజకీయాలలో భాగంగానే మతాన్ని, దేవుళ్లను పావులుగా వాడుకుంటున్నారు. మతానికి మేమే రక్షకులం అన్నట్టు వీళ్లకు వీళ్ళే కితాబిచ్చుకుంటున్నారు. వాళ్ళ దృష్టిలో మతం కానీ, దేవుళ్ళు కానీ వారి స్వంత ఆస్తి. అందుకే దేవతల ప్రస్తావన ఎవరు తెచ్చినా అందులో ఉన్న సమాచారంతో సంబంధం లేకుండా వారి మీద అసహనాన్ని ప్రదర్శిస్తున్నారు. దీనికి సాధారణ ప్రజల మద్దతు ఉన్నదనే భ్రమల్లో వాళ్ళున్నారు. పాపం వాళ్ళది భ్రమ అన్న సంగతి వాళ్లకు ఎప్పుడర్థమవుతుందో?

# ఏలుబడిలో ఎవరున్నా.. ఎక్కడి భూ సమస్యలు అక్కడే!



హైదరాబాద్, తెలంగాణలో భూమి సమస్యల బాధ అంతా ఇంతా కాదు. దశాబ్దాల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. ఏలికలు ఎవరైనా హాలికులకు కష్టం యథాతథంగా కొనసాగుతూనే వస్తున్నది. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్న నాటి బీఆరెస్ ప్రభుత్వం ధరణి పేరుతో పోర్టల్‌ను తీసుకువచ్చింది. దానితో సమస్యలు తీరకపోగా.. మరింత పెరిగాయి. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత భూభారతి పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. అయినప్పటికీ భూమి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో రైతాంగం నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఎంత మంచి చట్టం వచ్చినా అమలు చేసే అధికార యంత్రాంగంలో చిత్తశుద్ధి లేకపోతే రైతులు, భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదనేందుకు నిదర్శనంగా భూభారతి తయారైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో బీఆరెస్ సర్కార్ తీసుకొచ్చిన ధరణి చట్టం అధికారులను క్లర్క్‌లుగా మార్చిందనే విమర్శలు ఉన్నాయి. సమస్యలను పరిష్కరించే అధికారం అధికారులకు లేక పోవడంతో సమస్యలు పేరుకు పోయాయి. ఇప్పుడు భూభారతిలోనూ యంత్రాంగం నిబద్ధతతో పనిచేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా 20 లక్షలకు పైగా భూమి సమస్యలు అలాగే పేరుకుపోయాయి. దీనికి ప్రధానంగా 2018 తరువాత పాలకుల ఆలోచనల్లో వచ్చిన మార్పులే కారణమని నిపుణులు అంటున్నారు. భూములకు విపరీతంగా రేట్లు పెరగడంతో పాలకులు రంగారెడ్డి జిల్లాను దృష్టిలో పెట్టుకొని నగరం చుట్టూ ఉన్న భూముల కోసమే వ్యవస్థలను ఏర్పాటు చేసి, అధికారాలన్నీ కేంద్రీకరించారు. దీని వల్లే తెలంగాణ రాష్ట్ర రైతాంగం అంతా ఇబ్బంది పడుతున్నారని నిపుణులు అంటున్నారు. భూమి ఉన్నంత వరకు సమస్యలు వస్తూనే ఉంటాయి. ప్రభుత్వాలు సమస్య ఉత్పన్నం కాకుండా గ్రామస్థాయిలో వాటిని తగ్గించే ప్రయత్నం చేయాలి. అయినా సమస్య వచ్చిందంటే వెంటనే స్పందించి, పరిష్కరించే వ్యవస్థ ఉండాలి.. కానీ దురదృష్టవశాత్తూ ఉన్న వ్యవస్థనే రైతులకు శాపంగా మారింది. సమస్య పరిష్కారం కోసం చేసే ప్రయత్నం ఎంతో కానీ ఉన్న సమస్యను మరింత జటిలం చేస్తున్నారని జనగామ జిల్లాకు చెందిన ఒక రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. 1971 రికార్డ్స్ ఆఫ్ రైట్స్ చట్టం వచ్చిన తరువాత అధికారాల వికేంద్రీకరణ ఉండటంతో ప్రతి సమస్యను తెల్లకాగితంపై దరఖాస్తు చేస్తే అధికారులు పరిశీలించి, విచారణ చేసి నిర్ణయం తీసుకునే వీలుండేది. చాలా మంది రైతులు గ్రామంలో వీఆర్ ఓ తో మాట్లాడుకొని సమస్య పరిష్కారం చేసుకునేవాళ్లు. ఇది నిరంతర ప్రక్రియలా సాగేది. 2020 నవంబర్ 2న అమలులోకి వచ్చిన ధరణి చట్టం అధికారాలను కేంద్రీకరించింది. అప్పటి వరకు గ్రామ స్థాయిలో ఉన్న రెవెన్యూ అధికార వ్యవస్థ (వీఆర్వో)ను రద్దు చేశారు. దీంతో గ్రామానికి వెళ్లి భూమి సమస్య ఏమైనా ఉందా? అని పరిశీలించే నాథుడే లేకుండా పోయాడు.

రేవంత్‌రెడ్డి చేసిందేంటి?

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మూడు రోజులకే భూమి సమస్యలపై నిపుణులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వారం రోజుల్లో కమిటీ వేశారు. అధికారాలను వెంటనే వికేంద్రీకరించి ఆర్డీఓలు, తాసీల్దార్లకు బదలాయించారు. బీఆరెస్ పాలనలో గ్రామాలలో పేరుకు పోయిన భూమి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. కానీ సదస్సులు అసలు జరగలేదు. కారణం ఏమిటో కానీ అధికార వ్యవస్థ ప్రభుత్వ నిర్ణయాలను నిబద్ధతతో అమలు చేయలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పైలట్ ప్రాజెక్టులు చేపట్టిన చోట్ల కొంత పని జరిగిందని భూమి వ్యవహారాల నిపుణులు చెపుతున్నారు. ఒక వైపు ధరణి చట్టంలోనే కింది స్థాయికి అధికారాలను బదిలీ చేసిన సర్కారు శరవేగంగా 2025 ఏప్రిల్ 14వ తేదీన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది. వెంటనే వర్కింగ్ రూల్స్ కూడా తీసుకు వచ్చారు. భూ భారతి చట్టం పై మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూమి సమస్యలపై గ్రామాలలోనే దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. రద్దు అయిన గ్రామ స్థాయి రెవెన్యూ పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించారు. సర్వేయర్ల కొరత నివారణకు ప్రభుత్వం లైసెన్స్డ్ సర్వేయర్ల వ్యవస్థను తీసుకు వచ్చింది. ఇంత వరకు విప్లవాత్మకంగా నిర్ణయాలు తుసుకున్నారు కానీ అమలు తీరు మాత్రం అస్సలు బాగా లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో రేవంత్ సర్కార్ ఫెయిల్ అయిందన్న టాక్ కూడా వచ్చింది. అధికారులు తీసుకున్న కొద్దిపాటి దరఖాస్తులే లెక్కిస్తే రాష్ట్రవ్యాప్తంగా 8.65 లక్షల వరకూ వచ్చాయని ప్రభుత్వం అధికారికంగా చెప్పింది. దాదాపు20 లక్షల భూమి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం అధికారాలను వికేంద్రీకరిస్తే.. అధికారులు పరిష్కరించింది చాలా తక్కువ. అందుకే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు స్వీకరిస్తే తిరిగి ఇప్పటి వరకు మీరేమి చేశారని ప్రశ్నిస్తారని రైతుల వద్ద నుంచి దరఖాస్తులు తీసుకోలేదన్న విమర్శలు వెలువడ్డాయి. అయితే 2025 మే 2వ తదీన భూ భారతిలో11,630 సమస్యలు ప రిష్కరించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇవి కాకుండా సాదాబైనామా దరఖాస్తులు 9.26 లక్షలు అదనంగా ఉన్నాయి. ధరణిలో అక్రమాలను బయటకు తీసి భూమి దందా చేసిన వారితో ఊచలు లెక్కపెట్టిస్తామని సీఎం రేవంత్ హెచ్చరించారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేపడతామని 2023 డిసెంబర్13వ తేదీన ప్రకటించారు. ఇప్పటి వరకు ఫోరెన్సిక్ ఆడిటింగ్ ఊసే లేదు. ధరణిపై వేసిన కమిటీ ధరణిలో జరిగిన అక్రమాలు, పొరపాట్లపై 1100 పేజీల నివేదికను ప్రభుత్వానికి ఇచ్చింది. కానీ సర్కారు ఈ నివేదికను బయటకు రాకుండా తొక్కి పెట్టిందని అంటున్నారు. అధికారాల వికేంద్రీకరణ జరిగిన తరువాత కూడా అధికారులు కావాలనే దరఖాస్తులు పరిష్కరించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కేవలం డ్యాష్ బోర్డు క్లియరెన్స్ ఉండాలన్న తీరుగా అధికారులు ఎలాంటి కారణం లేకుండానే చిన్న చిన్న సాకులతో తిరస్కరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ డ్యాష్ బోర్డులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పరిష్కరించారు? అనే సమాచారం కూడా పబ్లిక్ డొమెన్‌లో ఉంచడం లేదు. భూ భారతి అమలులోకి వచ్చిన తరువాత రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక సభలో మాట్లాడుతూ 2025 ఆగస్టు 15వ తేదీ నాటికి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ప్రకటన చేశారు. 2025 నవంబర్ 21వ తేదీ నాటికి కూడా వాళ్లు అధికారికంగా స్వీకరించిన 8.65 లక్షల దరఖాస్తుల్లో 1,11,093 మాత్రమే పరిష్కరించారట. వీటిల్లో కూడా తిరస్కరణకు గురైనవే ఎక్కువగా ఉంటాయన్న సందేహాలు సర్వత్రా వెలువడుతున్నాయి. ఆర్ఎస్ఆర్ మిస్ మ్యాచ్ చూపించి, లెక్కలేనన్ని దరఖాస్తులు రిజక్ట్ చేస్తున్నారు. ధరణిలో లక్షల ఎకరాల పట్టా భూములు ప్రభుత్వ భూములుగా, అసైన్డ్ భూములు గా నమోదు అయ్యాయి. అనేక మంది పేర్లు తప్పు పడ్డాయి. ఎక్సెంట్ మిస్ మ్యాచ్ అయింది. వీటన్నింటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, విచారణ చేసి తప్పులు సవరించాలి. కానీ దీనికి భిన్నంగా అధికార వ్యవస్థ వ్యవహరిస్తోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చివరకు కోర్టు ఆదేశాలున్న వాటిని కూడా పరిష్కరించడం లేదంటున్నారు. భూమి విలువలు ఎక్కువగా ఉన్న రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రి తదితర జిల్లాల్లో భూమి సమస్యల పరిష్కారానికి భూమి ధరలో 30 నుంచి 40 శాతం వరకు డిమాండ్ చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఎవరైనా తమకు సమస్య ఉందని అధికారుల వద్దకు వెళితే పై వాళ్లు చెప్పాలని అంటున్నారని బాధితులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి దేశంలో ఏ రాష్ట్రానికి లేనన్ని విప్లవాత్మక భూమి చట్టాలు ఉన్నాయి. కానీ అమలు మాత్రం అంతంత మాత్రంగానే ఉండడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ముఖ్యంగా తెలంగాణలో జాగీర్దార్ అబాలిష్ చట్టం, టెనెన్సీ యాక్ట్, భూమి సీలింగ్ చట్టం, ఆర్ ఓ ఆర్ చట్టం, అసైన్డ్ భూముల చట్టం, ధరణి చట్టం,. తాజాగా భూ భారతి చట్టం ఉంది. అమలులో ఉన్న చట్టాలను రెవెన్యూ యంత్రాంగ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడంతోనే ఆశించిన ఫలితాలు రాక సమస్యలు పేరుకు పోతున్నాయంటున్నారు. ఖరీదైన ప్రాంతాలలో రాజకీయ నేతల జోక్యంతోనూ భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పెరుగుతున్న చలి తీవ్రత.. పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్బాద్,ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగత్రలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

# ఇది చరిత్ర చెప్పే సాక్ష్యం

న్యూఢిల్లీ,స్నేహాల్లో అనేక రకాలు.. బాల్య స్నేహం.. విద్యార్థి స్నేహం.. ఉద్యోగ స్నేహం.. అవసరం కోసం స్నేహం...! వ్యక్తుల మధ్య అయితే ఇలా చెప్పుకొంటాం..! ఇక దేశల మధ్య సహజ స్నేహం ఉంటుంది. లేదంటే అవసరం కోసం స్నేహం ఏర్పడుతుంది. ఇలా చరిత్రలో సహజ మిత్రులు అంటే.. భారత్-రష్యా అనిచెప్పొచ్చు. అందుకే ఇరు దేశాల స్నేహాన్ని కాల పరీక్షలకు నిలిచినదిగా చెబుతుంటారు. ఒకప్పటి సోవియట్ యూనియన్ కాని.. ఇప్పటి రష్యా కాని.. భారత కు విడదీయరాని సంబంధం. చరిత్రలో ఎన్ని మార్పులు జరిగినా, ఎందరు మధ్యలో వచ్చి పుల్లలు పెట్టాలని చూసినా.. భారత్-రష్యా బంధం మాత్రం చెక్కుచెదరకుండా నిలిచింది.

శ్రీశ్రీ కవిత్వం.. రాజ్ కపూర్ రూసీ టోపీ

గర్జించు రష్యా గాండ్రించు రష్యా.. ఓ రష్యా నా రష్యా అంటూ మహా కవి శ్రీశ్రీ కలం నుంచి వెలువడిన కవిత్వం రష్యాతో భారత్ కు ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని చాటుతుంది. అంతేకాదు.. బాలీవుడ్ షో మ్యాన్ రాజ్ కపూర్ సినిమాలకు రష్యాలో విపరీతమైన ఆరాధన. ఆయన సినిమా శ్రీ420లోనూ శిర్ పే లాల్ టోపీ (నా తలపై ఎర్రటి రష్యా టోపీ) అంటూ పాటలో ఉంటుంది. కమ్యూనిస్టు దేశమైన నాటి సోవియట్ యూనియన్ సాహిత్యం భారత్ లో బాగా ప్రాచుర్యం పొందింది. ఇక భారతీయులు అన్నా రష్యన్లకు ప్రత్యేకమైన అభిమానం ఉందని చెబుతుంటారు.

పుతిన్ కు ముందు.. పుతిన్ సమయంలో..

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పుడు భారత్ లో ఉన్నారు. ఈయనకు ముందు లెనిన్, స్టాలిన్, గోర్బచెవ్ వంటి వారు (సోవియట్ రష్యా) అధ్యక్షులుగా ఉన్నారు. నాడు భారత్ తో ఏర్పడిన స్నేహం పుతిన్ హయాంలోనూ కొనసాగుతోంది. అయితే, 2000 సంవత్సరం సమయానికి కొంత స్తబ్ధత నెలకొంది. రష్యా బలహీనపడడం, అమెరికాతో టెక్ సంబంధాలు ఏర్పడడమే దీనికి కారణం. మధ్యలో రష్యాకు పాకిస్థాన్ దగ్గరైంది. అయినా అది ఎక్కువ కాలం సాగలేదు. మళ్లీ ఇప్పుడు భారత్-రష్యా సంబంధాలు గాడినపడ్డాయి. డొనాల్డ్ ట్రంప్ పుణ్యమాని భారత్-రష్యా మరింత దగ్గరవుతున్నాయి.

సబ్ మెరైన్ ను పంపి.. భారత్ ను గెలిపించి..

భారత్ అత్యధికంగా ఆయుధాలు కొనేది రష్యా నుంచే. భారత్ -పాక్ మధ్య జరిగిన 1971 యుద్ధంలో పాక్ కు అమెరికా మద్దతుగా నిలిచింది. చైనా కూడా ఇంతే వ్యవహరించింది. కానీ, అప్పటి సోవియట్ యూనియన్ మాత్రం భారత్ కు అండగా నిలిచింది. ఏకంగా బంగాళాఖాతంలో సబ్ మెరైన్ ను మోహరించింది. దీంతో అమెరికా బలం చూసుకుని భారత్ పైకి కాలుదువ్వుతున్న పాక్ తో పాటు అమెరికా కూడా తోకముడిచాయి. అయితే, రష్యాకు చైనా కూడా చాలా దగ్గర. పైగా ఆ రెండు దేశాలకు సుదీర్ఘ సరిహద్దు ఉంది. కానీ, పుతిన్ మాత్రం 25 ఏళ్లలో భారత్ కు ఎన్నడూ వ్యతిరేకంగా లేరు. 2012లో ఆయనను అప్పటి ప్రధాని మన్మోహన్.. భారత్ కు నిజమైన మిత్రుడిగా అభివర్ణించారు.

# సీటు చిచ్చు...

సిద్ధిపేట: డీసీసీ ప్రకటనతో ఆ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అగ్గి రాజుకుంది. ఆ మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్ష పదవి కోసం వేసిన స్కెచ్ ఫలించలేదనే టాక్ ఇప్పుడు జోరుగా వినిపిస్తోంది. ఎంత ప్రయత్నం చేసినా చివరికి మాత్రం ప్రత్యర్థి వర్గ నేత పైచేయి సాధించడంతో మరో వర్గానికి అస్సలు మింగుడు పడటం లేదట? ఇప్పుడు ఆయన వ్యతిరేక వర్గం ఏం చేయబోతోంది? పంచాయతీ ఎన్నికలకి ముందు ఈ గ్రూపుల గోల ఎటువైపు మలుపు తిరగనుంది? ప్రస్తుతం ఇదే టెన్షన్ ఆ జిల్లా కాంగ్రెస్ నేతల్లో మొదలైందట. ఇంతకీ ఆ జిల్లా ఏంటి? ఆ నేతలు ఎవరు?

కొత్తగా డీసీసీలను అనౌన్స్ చేసిన కాంగ్రెస్ హైకమాండ్

కొత్తగా డీసీసీలను అనౌన్స్ చేసింది కాంగ్రెస్ హైకమాండ్. పంచాయతీ ఎన్నికల ముందు పదవులు కట్టబెడితే క్రమశిక్షణగా పనిచేస్తారనుకున్నారు అగ్రనేతలు. అయితే చాలా జిల్లాల్లో పదవులు ఆశించి.. దక్కని వారంతా ఇప్పుడు రగిలిపోతున్నారట. ఇప్పుడీ లిస్ట్‌లో సిద్ధిపేట జిల్లా కూడా చేరినట్టు తెలుస్తోంది. మాములుగానే సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అంతంత మాత్రమే. కానీ పార్టీలో గ్రూపులు గొడవలు మాత్రం వీధిలో పడి తన్నుకునే స్థాయిలో.. పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కే స్థాయిలో ఉన్నాయట. గత కొన్ని నెలలుగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.. వర్గాలుగా పార్టీ విడిపోయి కత్తులు దూసుకునే పరిస్థితి నెలకొందనే టాక్ వినిపితోంది. నర్సారెడ్డిపై సొంత పార్టీ నేతలే పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసి కేసులు పెట్టిన పరిస్థితి చూశాం. ఈ గ్రూపు తగాదాలు తీవ్ర స్థాయికి చేరి పిడిగుద్దుల వరకూ వెళ్లింది. డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డే స్వయంగా దాడి చేశారంటూ ఆరోపణలు చేశారు మైనంపల్లి వర్గీయులు. ఏకంగా నర్సారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. ఈ పంచాయితీ అప్పుడు పీసీసీ వద్దకు చేరింది. క్రమశిక్షణ కమిటీ పలుమార్లు ఈ అంశంపై నర్సారెడ్డితో భేటీ కూడా అయ్యింది.

# దేశంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్.. హైదరాబాద్‌లో ఎక్కడంటే..?



హైదరాబాద్,సినిమా లవర్స్ కోసం హైదరాబాద్ లో ఇప్పటికే రకరకాల టెక్నాలజీతో కూడిన సినిమా థియేటర్స్ అందుబాటులోకి వచ్చాయి. ప్రసాద్ ఐమాక్స్, ఏఎంబీ సినిమాస్, ఎపిక్ స్క్రీన్, లాంటి థియేటర్లు ఉన్నాయి.ఇక తెలుగు రాష్ట్రాల ప్రజలకు సినిమా అంటే ఎంత ప్రేమో తెలిసిందే. అటు ఓటీటీ అయినా థియేటర్ అయినా సినిమాను అభిమానిస్తారు. ఈ క్రమంలో సినీ అభిమానులకు ఓ శుభవార్త. అల్లు సినిమాస్.. దేశంలోనే అత్యంత పెద్దదైన డాల్బీ సినిమా స్క్రీన్ ను హైదరాబాద్ లో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.సినిమా లవర్స్ మరో గుడ్ న్యూస్. మాస్ మహారాజ రవితేజ ఇటీవల హైదరాబాద్ లోని వనస్థలిపురంలో ఏఆర్ టీ సినిమాస్ ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందులో ఎపిక్ స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో తొలి ఎపిక్ స్క్రీన్ ఇదే కావడం విశేషం. ఇప్పుడు మరో అత్యాధునిక టెక్నాలజీతో హైదరాబాద్ లో తొలి స్క్రీన్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు అల్లు సినిమాస్.. దేశంలోనే అత్యంత పెద్దదైన డాల్బీ సినిమా స్క్రీన్ ను హైదరాబాద్ లో ప్రారంభించనున్నట్లు స్పష్టం అవుతోంది. భాగ్య నగర ప్రజలకు సరికొత్త సౌండ్ సిస్టమ్ తో ఊహించని అనుభూతిని పంచనుంది. ఈ మూవీని సరికొత్త విధంగా ఆస్వాధించేందుకు పిచ్- బ్లాక్ స్టేడియం సీటింగ్ ఏర్పాటు చేయనున్నారు.ఈ డాల్బీ సినిమా స్క్రీన్ ఏకంగా 75 అడుగుల వెడల్పుతో ఉండనుంది. అత్యుత్తమ విజువల్స్ కోసం ఇందులో డాల్బీ విజన్, డాల్బీ 3డీ ప్రొజెక్షన్ టెక్నాలజీని ఉపయోగించనున్నారు. దీనికి తోడు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేసే డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌ను కూడా జతచేస్తున్నారు. వీక్షకులకు ఎలాంటి ఆటంకం లేకుండా సినిమాను ఆస్వాదించేందుకు 'పిచ్- బ్లాక్ స్టేడియం సీటింగ్' ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి డిసెంబర్ 19న రిలీజ్ కానున్న అవతార్ ఫైర్ అండ్ యాష్ సినిమా ద్వారా ఈ టెక్నాలజీ అందుబాటులోకి రానుంది. ఇక ఈ డాల్బీ టెక్నాలజీని ఆస్వాధించాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# గాంధీ నెహ్రూలపై బీజేపీ నేతలు విష ప్రచారం



హైదరాబాద్,మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెగా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విషప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ కాకుండా ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజల్లోకి బ్యాంక్ సేవలు తీసుకువచ్చిందే ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నెహ్రూ కుటుంబం ఎప్పుడూ కుట్రా రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసమే నెహ్రూ కుటుంబం పని చేసిందన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని నెహ్రూ కుటుంబం శాంతియుత పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర.. దీనిని ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే నెహ్రూ కుటుంబంపై విమర్శలు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని కావాలని స్వాతంత్ర్యం పోరాటం చేయలేదు. నెహ్రూ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఆయన ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. 'లౌకిక వాదాన్ని నెహ్రూ విశ్వసించేవారని.. వారి త్యాగాలను మరిపించడానికి బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కుటుంబంపై కావాలని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. స్వాతంత్యం÷–ర వచ్చిన తర్వాత ప్రధానిగా దేశంలో నెహ్రూ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. అప్పుడు ప్రజలు ఏక తీర్మానంతో నెహ్రూను ప్రధానిగా ఉండాలని చెప్పారు. ఇప్పుడు రెండు పర్యాయాలు ఓటింగ్ మిషన్‌లు తమంతట తాము ఓటు వేసుకున్నాయి. అందుకే బీజేపీ అధికారంలోకి వస్తోంది. స్వాతంత్యం÷–ర వచ్చిన రోజుల్లో నెహ్రూ హయాంలో ఆకలి చావులు లేకుండా చేశారు. తాగు, సాగు నీరు ప్రజలకు అందించడం కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులను నెహ్రూ నిర్మించారు' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు



న్యూఢిల్లీ,ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్థితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభిజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృ తం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు.కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని.దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

# ఇండిగో ఉదంతం : కేటీఆర్ మాటలు ఆలోచింపచేస్తున్నాయి..



హైదరాబాద్,అధికారం అంతా ఒకరిద్దరి చేతుల్లో ఉంటే దేశంలో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చాలా లోతుగా 'ఇండిగో ' వివాదంపై విశ్లేషించారు. హైదరాబాద్ లోని ట్రేడ్ యూనియన్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్ మాట్లాడిన మాటలు హాట్ టాపిక్ గా మారియి. దేశంలోని విమానాశ్రయాల్లో పరిస్థితులకు ఇదే కారణమని పేర్కొన్నారు. పైలెట్లను దోపిడీ చేయవద్దని కేంద్రం గత ఏడాది చెప్పిందని.. విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఇప్పటికీ చేయకుండా పైలెట్లను , సిబ్బందిని ఎక్కువ పనిదినాలు ఇచ్చి హింసించాయని అందుకే ఇప్పుడు ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు.కేంద్రం ఆదేశాలను కూడా ఇండిగో పాటించకుండా మొండికేసిందని.. దీంతో కేంద్రమే తన ఆదేశాలను ఉపసంహరించుకునే దుస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. పైలట్ల పనివిధానాలపై ఏడాది క్రితమే డీజీసీఏ షరతులు విధించిందని అన్నారు. దేశంలో విమానాలన్నీ టాటా, ఇండిగో చేతుల్లోనే ఉన్నాయి. ఐదురోజుల తర్వాత కేంద్రమే వెనక్కి తగ్గింది. తాను ఇచ్చి ఆదేశాలను తానే వెనక్కి తీసుకొని పైలెట్ల పని ఒత్తిడిని పక్కనపెట్టింది. ఈ నిర్ణయం కారణంగా సంపద మొత్తం కొందరి చేతుల్లోనే ఉంటే ఇలాంటి పరిస్థితులే దేశంలో ఏర్పడుతాయని కేటీఆర్ విశ్లేషించారు. ఇండిగో వ్యవహారంతో ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయని.. కొత్త లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే ఇండిగోతో జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.ఎప్పుడు కాని దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండాలి. అది కూడా నాణ్యతతో ఉండాలని కేటీఆర్ సూచించారు. కొత్త లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్ కార్మిక విధానాలపై మాట్లాడారు. పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాల కన్నా ఈ రౌండ్ టేబుల్ మీటింగ్ లో అర్ధవంతమైన చర్చ జరిగింది. ఈ దేశంలో ప్రపంచంలోనే అత్యంత కుబేరులు ఉన్నారు.అలాగే అత్యంత పేదరికం ఉంది. ప్రపంచమే కుగ్రామం అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదు అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలలో భాగంగా కొత్త సంస్కరణలు తీసుకువస్తే భారతదేశంలో కష్టమని మాజీ మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ దేశంలో 92 శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. కేసీఆర్ పేదవారి సంక్షేమాన్ని ఎన్నడూ విస్మరించకుండా మానవీయ కోణంలో ఆలోచించారు. ప్రతిపక్షంలో ఉండగా చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తీరుపున ఆర్థిక సాయం చేశారని.. కనీసం పాలకుల్లో చలనం వస్తుందని కేసీఆర్ ఆనాడు పార్టీ తరుపున సాయం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు.

# అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి




హైదరాబాద్,అమెరికాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి ఉడుముల సహజా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె అనుకోని విధంగా చనిపోయింది. గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది.స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతంలోని గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి, శైలజ భార్యాభర్తలు. జయాకర్ రెడ్డి టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. శైలజ బచ్చన్నపేట మండలంలో ఎస్జీటీగా పని చేశారు. జయాకర్ కుటుంబం కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సెటిల్ అయింది.జోడిమెట్లలో నివాసం ఉంటోంది. జయాకర్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు సహజారెడ్డి 2021లో ఎంఎస్ చదవటం కోసం అమెరికాకు వెళ్లింది. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 13 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉంటున్నారు.13 మందిలో ఉడుముల సహజా రెడ్డి కూడా ఉంది. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకున్న సహజారెడ్డి అక్కడికక్కడే చనిపోయింది. అధికారులు ఆమె మరణ వార్తను జోడిమెట్ల వెంకటాపూర్ రోడ్డులోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటున్న ఆమె తల్లిదండ్రులకు తెలియజేశారు. సహజారెడ్డి మరణ వార్త తెలిసి కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. అమెరికాలోని భారత ఎంబసీ సహజారెడ్డి మరణంపై దిగ్భాం÷–రతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేసింది. వారితో సంప్రదింపులు జరుపుతోంది. అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది.

# శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు




అమరావతి,శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు.సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

# డీప్ ఫేక్ కు బిల్లుతో చెక్ పెడుతారా? సాధ్యమేనా?



న్యూఢిల్లీ,డీప్ ఫేక్.. ఇటీవల కాలంలో సెలబ్రెటీలు, ప్రముఖులు దీని బారిన పడి ఏఐతో చేసిన నకిలీ వీడియోలు, ఫొటోలతో ఇబ్బందులు పడుతున్నారు. చిరంజీవి, నాగార్జున లాంటి వారు కూడా డీప్ ఫేక్ బారిన పడి పోలీస్ స్టేషన్ గడప తొక్కారు. డీప్ ఫేక్ అంతూ పొంతూ లేకుండా హీరోలు, హీరోయిన్లు, ప్రముఖులు అష్టకష్టాలుపడుతున్నారు. చాలామంది ఎదుర్కొంటున్న డీప్ ఫేక్ కు చెక్ పెట్టాలని పార్లమెంట్ లో బిల్లుకు రంగం సిద్ధమైంది. డీప్ పేక్ నియంత్రణకు లీగల్ ఫ్రేమ్ వర్క్ ను రూపొందించేలా ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రతిపాదించారు.డీప్ ఫేక్ బిల్లును శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే ప్రవేశపెట్టారు. ఇది ప్రైవేట్ బిల్లు. ఇలాంటి డీప్ ఫేక్ కంటెంట్ రూపొందించేందుకు వ్యక్తుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి చేయాలన్నారు. వేధింపులు, మోసం, తప్పుడు సమాచారం కోసం డీప్ ఫేక్ ను దుర్వినియోగం చేయడం పెరిగిపోయింది. దీని నియంత్రణకు సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలని శ్రీకాంత్ విందే పేర్కొన్నారు.దురుద్దేశంతో ఇలాంటి కంటెంట్ ను సృష్టించినా లేదా ఫార్వర్డ్ చేసినా అలాంటి వారికి శిక్షలు పడేలా ఈ ప్రైవేటు బిల్లు ద్వారా చట్టం చేయడానికి లోక్ సభ రెడీ అయ్యింది. వ్యక్తిగత భద్రత, జాతీయ భద్రత గురించి ఈ బిల్లు అవసరమని గుర్తించారు.ప్రస్తుతం ఏఐ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో డీప్ ఫేక్ టెక్నాలజీ సెలబ్రెటీలకు పెను ఘాతంగా మారింది. ఈ టెక్నాలజీ సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకూ అందరినీ కలవరపెడుతోంది. ఈ డీప్ ఫేక్ ను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు.ఇక ఇటీవల కాలంలో ప్రధాని మోదీతో బీహార్ యువ ఎమ్మెల్యేకు కలగలిపి కూడా డీప్ ఫేక్ వీడియో వైరల్ అయ్యింది. దీనిపై ప్రధాని మోదీ కూడా గతంలో దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. డీప్ ఫేక్ వీడియోలు సమాజానికి పెనుముప్పుగా మారుతున్నాయని వ్యాఖ్యానిం చారు.అయితే సాధారణంగా ప్రభుత్వమే ఇలాంటి బిల్లులను పార్లమెంట్లో ప్రవేశపెడుతారు. కేంద్రమంత్రులు ప్రవేశపెట్టి మాట్లాడుతారు. కానీ తీవ్రమైన ఈ అంశంపై ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కేంద్రం చొరవ చూపకపోవడంతో ఎంపీలు ప్రైవేటు బిల్లుకు మొగ్గు చూపారు. ఈ బిల్లు కోసం ఇప్పటికే ఒక స్పీకర్, చైర్మన్ కు నోటీసు ఇవ్వాలి.పార్లమెంట్ చరిత్ర చూస్తే.. 1952 నుంచి 300కు పైగా ప్రైవేటు బిల్లులు సభ ముందుకు వచ్చాయి. అయితే 14 బిల్లులే చట్టాలుగా మారాయి. వాటిలో ముస్లిం వక్ఫ్ ఇండియన్ రిజిస్ట్రేషన్, హిందూ వివాహ సవరణ,ఐపీఎస్ బిల్లులు లాంటివి ఇంతకుముందు ఇలానే ప్రైవేటు బిల్లుగానే ప్రవేశపెట్టారు.

# మరో 20 రోజులే గడువు.. జిల్లాలను ఏం చేస్తారు?



ఏపీ ప్రభుత్వం తలపోస్తున్న జిల్లాల విభజన అంశం మరోసారి చర్చనీయాంశం అయింది. ఇటీవల రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతోపాటు 5 డివిజన్లను కూడా కొత్తగా తీసుకువస్తున్నామని ప్రకటించింది. వీటిలో మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఉండగా.. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో డివిజన్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రక్రియకు ముగింపు పలకాలని భావించిన సమయంలో అనూహ్యంగా బ్రేక్ పడింది.మార్కాపురంలో కొన్ని నియోజకవర్గాలు, మండలాలను కలపడంపై ఇక్కడి ప్రజల నుంచి వ్యతిరేకత వ చ్చింది. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లాలోనూ మండలాల విభజనను అక్కడి వారు తప్పుబ ట్టారు. దీంతో ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేయనున్నట్టు పేర్కొంది. కానీ.. ఈ లోగా.. దీనిపై దృష్టి పెట్టిన వారు లేకుండా పోయారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో కమిటీ ఏర్పడినా.. సీఎం చంద్రబాబు దీనిపై సమీక్షలు చేసినా.. ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకోలేదు.ఇదిలావుంటే.. ఈ నెల 26 వరకు మాత్రమే కొత్త జిల్లాలు, డివిజన్లు, మండల కేంద్రాల ఏర్పాటుకు అవకా శం ఉంటుంది. దీనికి గాను మహా అయితే.. మరో 20 రోజుల సమయమే ఉంది. అప్పటిలోగా డివిజన్లు, జిల్లాల సరిహద్దులను సరిచేసి కేంద్ర గణాంక శాఖకు నివేదికను పంపించాల్సి ఉంటుంది. ఆ తర్వాత.. మార్పులు చేసేందుకు అవకాశం లేదు.వచ్చే ఏడాది జనవరి–ఫిబ్రవరి మధ్య ఎప్పుడైనా జనాభా లెక్కల సేకరణ ఉంటుంది. ఈ నేపథ్యంలో సర్కారు జిల్లాల విభజన చేస్తుందా? లేక.. తర్వాత దీనిపై కసరత్తు చేస్తుందా? అనేది చూడాలి. ప్రస్తుతం ఈ విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉందన్న సంకేతాలు వస్తున్నాయి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com